بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 25

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

21 జుల్ ఖాయిదా 1437 హి.ఖ, 25 జహూర్ 1395, హి.శ, 25 ఆగస్టు 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**ఎవరైతే అల్లాహ్ తాలాను మనస్ఫూర్తిగా విశ్వసించెదరో వారిని అల్లాహ్ తాలా ఏనాడు వృధా చేయడు. పైగా అతనిపై సత్యాన్ని బహిర్గతపర్చి, అతనికి మార్గదర్శనం చేయును. అల్లాహ్ యొక్క ఉనికి అనంత కరుణమయమైనది. ఒకవేళ ఎవరైన ఒక్క అడుగు అతని వైపు వేసినచో అతడు రెండు అడుగులు ముందుకు వచ్చును. ఏ వ్యక్తి అతని వైపు వడి వడిగా నడుస్తు వచ్చునో అతనివైపు అతడు పరుగెత్తుతు వచ్చును. మరియు అంధునికి దృష్టిని ప్రసాధించును.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం**

ఎవరైతే అల్లాహ్ తాలాను మనస్ఫూర్తిగా విశ్వసించెదరో వారిని అల్లాహ్ తాలా ఏనాడు వృధా చేయడు. పైగా అతనిపై సత్యాన్ని బహిర్గతపర్చి, అతనికి మార్గదర్శనం చేయును. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

"వల్లజీన జాహదూ ఫీనా లనహ్‌ది యన్నహుం సుబులనా"

ఈ సూక్తి యొక్క అర్థం ఏమనగా, అల్లాహ్ తాలాను విశ్వసించేవారు ఏనాడు వృధా కారు. చివరికి అల్లాహ్ తాలా అతనికి సంపూర్ణమైన మార్గదర్శనం చేయును. అందువలనే సూఫీలు కొన్ని వందల ఉదాహరణలు పేర్కొనిరి. కొందరు ఇతర కులాల వారు స్వచ్ఛతతో, సంపూర్ణతతో అల్లాహ్‌ను విశ్వసించి, సత్కార్యములను కొనసాగిస్తున్నచో అల్లాహ్ తాలా వారి స్వచ్ఛతకు ప్రతిఫలముగా వారి కన్నులను తెరిపించి, తన స్వహస్తాలతో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సత్యమును వారిపై బహిర్గతం చేయును. ఈ భావమే పై సూక్తి చివరి పదమైన "ఫలహుం అజ్‌రుహుం ఇన్‌ద రబ్బిహిం" యొక్క అర్థం. దేవుని ప్రతిఫలం ప్రపంచములో బహిర్గతం కానప్పుడు పరలోకంలో కూడ బహిర్గతం కాదు. కావున ప్రపంచములో దేవున్ని విశ్వసించడం వలన లభించే ప్రతిఫలం విశ్వసించిన వ్యక్తికి పూర్తిగా మార్గదర్శనం చేస్తూ, అతడు వృధా కాకుండ కాపాడును. ఈ భావము వైపే "వ ఇమ్మిన్ అహలిల్ కితాబి ఇల్లా లయూమినన్న బిహి ఖబ్‌ల మౌతిహి" అనే సూక్తి కూడ సూచిస్తుంది. అనగా ధర్మ గ్రంథములు పొందినవారు మానస్ఫూర్తిగా దైవమును, అతని గ్రంథములను విశ్వసించు వారు, మరియు ఆచరించు వారు చివరికి ఏదో ఒక రోజు తప్పకుండా ఈ ప్రవక్తను విశ్వసించెదరు. చివరికి ఇలానే జరిగినది. కాని కొందరు దుర్మార్గులు, వారిని ధర్మ గ్రంథములు పొందిన వారిగా భావించకూడదు వారు మాత్రం ఈ ప్రవక్తను విశ్వసించలేదు. ఇలాంటి ఉదాహరణలు ఇస్లాం చరిత్రలో ఎన్నో గలవు. వాటి ద్వారా అల్లాహ్ తాలా అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి అని తెలుస్తున్నది. ఒకవేళ ఒకరు ఆవగింజంత సత్కార్యమును ఆచరించినను దాని ప్రతిఫలము వలన వారు ఇస్లాంలో చేర్చబడుదురు. హదీసులలో కూడ ఈ విషయం ప్రస్తావించబడినది. ఒక అనుచరుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో నేను మార్గభ్రష్టుడిగా ఉన్న కాలంలో కేవలం దైవ ప్రీతి కొరకే నేను నిస్సహాయులలో ధనంను పంచిపెట్టేవాడిని, అందుకు నాకు ఎలాంటి ప్రతిఫలం లభిస్తుందని ప్రశ్నించగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆ దాన ధర్మముల వలనే నీకు ఇస్లాంను స్వీకరించు భాగ్యం కల్గినదని సమాధానం ఇచ్చిరి. కావున ఏ వ్యక్తి అయిన ఇతర ధర్మములలో ఉంటూ దేవుడు ఒక్కడే అని, అతనికి సమానులు ఎవ్వరు లేరని విశ్వసించి, అతనిపై అభిమానంను కల్గియున్నచో అల్లాహ్ తాలా "ఫలహుం అజురుహుం ఇన్‌ద రబ్బిహిం" సూక్తిలో తెల్పినట్లుగా చివరికి అతనిని ఇస్లాంలో చేర్చును.

బహ్‌రుల్ జవాహిర్ పుస్తకంలో ఈ విధముగా వ్రాసి యున్నది: అబుల్ ఖైర్ అనబడే ఒక పరిశుద్ధ, పావనమైన యూదుడు ఉండేవాడు. అతడు దైవం ఒక్కడేనని, అతనికి సాటి మరెవ్వరు లేరని నమ్మేవాడు. ఒకరోజు వీధి మార్గమున ప్రయాణిస్తుండగా ఒక మస్జిద్ నుండి

"అలీఫ్ లాం మీం. అహసిబ న్నాసు అన్‌యుత్రకూ అన్ యఖూలూ ఆమన్నా వహుం లా యుఫ్‌తనూన్".

అనగా ప్రజలు కేవలం విశ్వసించినామనే ఒక పదముతోనే, వాస్తవానికి దైవం వారి విశ్వసనీయతను విశ్వాసుల వలే స్థిరంగా, పటిష్టంగా, స్వచ్ఛముగా, విధేయతగా ఉన్నదా? లేదా? అని పరీక్షించ కుండానే వారు అత్యంత సులువుగా విముక్తి పొందెదమని భావిస్తున్నారా? అని పవిత్ర ఖుర్‌ఆన్ పఠిస్తున్న ఒక బాలుడి శబ్దం వినిపించినది. అబూల్ ఖైర్ హృదయంను ఈ సూక్తి చాలా ప్రభావితం చేసినది. అతని హృదయాన్ని కరిగించినది. అప్పుడు అతడు మస్జిద్ యొక్క గోడకు నిలుచొని గట్టిగా ఏడ్వసాగెను. రాత్రి స్వప్నంలో మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించి "యా అబల్ ఖైరి అ అజబని అన్న మిస్‌లక మఅ కమాలి ఫజ్‌లిక యున్‌కిరు బినుబువ్వతి" అనగా ఓ అబుల్ ఖైర్! నీలాంటి ఉత్తముడు, సకల శ్రేష్ఠుడే నన్ను తిరస్కరించుట అనునది నన్ను ఆశ్చర్యమునకు గురి చేయుచున్నదని తెలుపగా ఉదయంనే అబుల్ ఖైర్ ఇస్లాంను స్వీకరించెను. తాను ముస్లింనని ప్రకటించుకొనెను.

సారంశము ఏమిటనగా ఒక వ్యక్తి దేవున్ని విశ్వసించి అతడు ఒక్కడేనని భావించినందున దేవుడు అతడిని నరకం నుండి కాపాడినను అతని అంధాకారంను తొలగించక పోవడమనేది అర్థం కాని విషయం. వాస్తవానికి విముక్తికి మూలమే విజ్ఞానం. అల్లాహ్ తాలా తెల్పినట్లు "మన్ కాన ఫీ హాజిహీ ఆమా ఫహువ ఫిల్ ఆఖిరతి ఆమా వ అజల్లు సబీలా" అనగా ఏ వ్యక్తి ఈ ప్రపంచములో అంధునిగా ఉండునో ఆ వ్యక్తి పరలోకములో కూడ అంధునిగానే ఉండును. లేదా ఇంతకన్న దారుణ స్థితిలో. దేవుని అవతార పురుషులను గుర్తించని వాడు దేవున్ని కూడ గుర్తించలేడు అను నానుడి సత్యము. దేవుని రూపమునకు ప్రతిబింబం అతని అవతార పురుషులే. దైవంను సందర్శించుకొను ప్రతి ఒక్కరు ఈ దర్పనం ద్వారనే సందర్శించు కొందురు. కావున ఒక వ్యక్తి ప్రపంచములో తన జీవితమంతయు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరిస్తు, విభేదిస్తూ, పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించకున్నను, అల్లాహ్ తాలా అతనికి దృష్టి ప్రసాధించకున్నను, హృదయంను ఒసంగకున్నను, అతను అంధుడిగానే ఉంటూ, అంధుడిగానే మరణించినచో అతనికి విముక్తి లభించినచో అది విముక్తి ఎలా అవుతుంది. ఇది చాలా ఆశ్చర్యకరమైన విముక్తి, కాని నా అనుభవం మాత్రం అల్లాహ్ తాలా ఏ వ్యక్తిపైన తన అనుగ్రహములను కురిపించ దలచినచో అతనికి ముందుగా దృష్టిని ప్రసాధిస్తాడు. ఆ తదుపరి అతనికి వివేకంను అనుగ్రహిస్తాడని తెల్పుతుంది. కొన్ని వందల మంది కేవలం సత్య స్వప్నంల ద్వారా, దైవ వాణుల ద్వారా మన జమాఅత్‌లో చేరిరి. అల్లాహ్ యొక్క ఉనికి అనంత కరుణామయమైనది. ఒకవేళ ఎవరైన ఒక్క అడుగు అతని వైపు వేసినచో అతడు రెండు అడుగులు ముందుకు వచ్చును. ఏ వ్యక్తి అతని వైపు నడుచుకొంటూ వచ్చునో అతని వైపు అతడు పరుగెత్తుతు వచ్చును. మరియు అంధునికి దృష్టిని ప్రసాధించును. అలాంటి పరిస్థితులలో ఒక వ్యక్తి అతనిని విశ్వసించి, మనస్ఫూర్తిగా అతడు ఒక్కడేనని నమ్మి, అతని పట్ల అభిమానం చూపించి, అతని మిత్రులలో చేరిన పిదప దేవుడు అతనిని అంధునిగానే మిగల్చడంను మేము ఎలా నమ్మగలము. ఆ అంధత్వం కూడ దేవుని ప్రవక్తను గుర్తించనంతగా. అలాంటి వారిని గూర్చియే ఈ హదీస్ గలదు. "వలం యా'రిఫ్ ఇమామ జమానిహి ఫఖద్ మాత మైతతల్ జాహిలియ్యతి" అనగా ఏ వ్యక్తి తన కాలపు ఇమాంను గుర్తించడో అతడు మూర్ఖపు మరణంను పొందినవాడగును. మరియు సత్యా సన్మార్గం నుండి దూరం చేయబడును.

(హఖీ ఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 149-151)

### 122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు) 26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2015 శనివారము, ఆదివారము, సోమవారమును సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**ఈ పరంపర, సమయానుకూలంగానే అల్లాహ్ హస్తముల ద్వారా స్థాపించబడినది. ఒకవేళ ఇతర నిదర్శనములను ప్రస్థావించకున్నను, సమయానుకూలతే అతిపెద్ద నిదర్శనము.**

ఆంగ్లేయుల విద్య కొంత వరకు నష్టం కల్గించినను, అవగాహన నేర్పు, సంభాషణల ఆంతర్యపు నైపుణ్యాన్ని పెంపొందించి తప్పకుండ ప్రయోజనాన్ని చేకూర్చును. మనకు ఇలాంటి వ్యక్తుల అవసరమే కలదు. క్రమక్రమముగా ప్రయోజకులుగా మారుతుంటారు. కేవలం అన్నపానీయాలు సేవించడం కాకుండ మరో ఆలోచన లేని అనాగరికులతో నాగరికులు ఏం సంభోదించగలరు. ఈ విధ్యావేత్త సంఘాలకు ప్రపంచ సాధనే లక్ష్యమైనప్పటికి, వీరిలోగల సజ్జనులు అధ్యాయనం చేస్తూ మనలో చేరుతున్నారు. నేడు మన జమాఅత్‌లో ఒక భాగం వీరిదే. నేను స్వయంగా ఎవరిని ఆహ్వానించడం లేదు. అధ్యాయనం చేస్తూ వారే స్వతహగా జమాఅత్‌లో చేరుతున్నారు. ఏది ఏమైనప్పటికి విజ్ఞాన, వివేకవంతుల ద్వారా చాలా అభివృద్ధి జరుగును. మూర్ఖులతో సజ్జనులు ఏ అభివృద్ధిని ఆశించగలరు?

కొందరు ముల్లాలు, మరికొందరు అజ్ఞానులు కలిసి ముస్లింలను అసాంఘీక శక్తులుగా మార్చగా, మిగిలిన ప్రజలు స్వయంగా మోసపూరితుల శిష్యరికంను స్వీకరించిరి. ఎవరెన్ని కుతంత్రములు చేసినను దైవ కార్యములకు ఏనాడు ఆటంకం కల్గదు. కేవలం మానవుడే నేల మీద ఒక తోటను పెంచదలచినచో ముందుగా ఆ నేల తోటకు అనుకూలంగా ఉందునా, లేదా అని పరీక్షించును, ఒకవేళ అది బీడు నేల అయినచో దానిని తోటకు అనుకూలంగాచేసి, ఎత్తుపల్లాలను సవరించి, మొక్కలను నాటుతాడు. అలాంటప్పుడు ఈ ఆధ్యాత్మిక తోటను పెంచవలసిన వాడు, సర్వాధికారైన అల్లాహ్ ఆంగ్లేయుల విద్యా ప్రయోజనంతో మన గ్రంధాల ద్వారా ప్రారంభ దశ వ్యతిరేకులు మార్గదర్శకంను పొందుటను వీక్షించి యుండవచ్చును కదా!

క్రైస్తవుల కార్యకలాపాలు, ధోరణులు తారా స్థాయికి చేరడం, ఒక వివేకవంతున్ని బాధించవచ్చును. వారి గ్రంధాలు కూడ సుదూర మారుమూల ప్రాంతాల వరకు చేరుకున్నవి. సమిష్టిగా వారు నిర్వహించే కార్యక్రమాలను పరిశీలించినచో, దైవమా! వీరి అంతము ఎలా సాధ్యమగును? ఈ భూమండలంపై నీ దైవారాధనను ఎలా స్థాపించగలమని నిరాశ చెందుదురు. ఇస్లాం అభివృద్ధి కార్యక్రములన్నియు నిర్వీర్యమైనవి. క్రైస్తవులు ఆధిపత్యంను పొందిరి. కాని అల్లాహ్ ఆశించునది నెరవేర్చుకోవడంను కూడ మనము అనాధిగా వీక్షిస్తూనే ఉన్నాము. అతని కోరిక నెరవేరుతుంది. "అలం తాలం అన్నల్లాహ అలా కుల్లి షైయిన్ ఖదీర్" (అల్ బఖరహ్:107) అను ఒక విషయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఎలాంటి కష్టాలు ఎదురైనను, ఇస్లాం మరల అభివృద్ధి సాదించడం అసాధ్యమను అలోచనలు మదిలో కల్గినను ఆ ఆలోచనలన్నింటిని నేను తిరస్కరించెదను. అల్లాహ్ నిర్ణయించుకొనినచో తప్పక పూర్తి చేయును. ఇలాంటి అభిప్రాయాలు వ్యక్తమవుతుంటాయి కాని అవి నిరాధారమైనవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన కాలంలో తమ విజయాలను గూర్చి మేధావులు వారి అభిప్రాయాలను వెల్లడించగలిగారా? ఒక బీదవాడు, అతనికి ఎలాంటి ఇతర సహాయ సహకారములు లభించలేవు, గౌరవ మర్యాదలు లేవు, సైన్యము లేదు, ధనములేదు. నలువైపుల వ్యతిరేకులు, ఆ స్థితిలో అతడు సహాయ సహకారములను పొందుచు, అతను చేయుచున్న విజయపు వాగ్దానములు తప్పక ఒకరోజు నెరవేర్చుకొనునని, కీర్తి ప్రతిష్టలను సాధించుకొనునని ఎవరు విశ్వసించెదరు? కాని వారిలో గల దృఢ విశ్వాసం వారి వాగ్దానములన్నింటిని నెరవేర్చుకొనుటకు దోహద పడింది. చివరికి "అల్ యౌమా అక్మల్‌తు లకుం దీనకుం" (అల్ మాఇదా:4) కు నిదర్శనముగా నిల్చిరి. అంతేగాక "ఇజా జాఆ నస్‌రుల్లాహి వల్ ఫత్‌హు" (నసర్:2) అవతరించెను. ఆ విధముగానే మన జమాఅత్‌లో కూడ కొందరు ఈ క్రైస్తవుల అరాచకాలు ఎలా అంతమగును? అని ఆలోచించువారు ఉన్నారు. అలాంటి వారికి నేను తెల్పునది ఏమనగా అల్లాహ్ సాధ్యవంతుడు. ఈ అరాచకాలను అరికట్టే ఎన్నో మార్గములు అతని వద్ద ఉన్నను అవి మనపై ఇప్పుడే బహిర్గతము చేయలేదు. కావున అతని వాగ్దానములు అతడు నిశ్చయముగా నెరవేర్చుకొనును అనే విశ్వాసాన్ని మనము కల్గియుండవలెను. సాధానాలన్నియు ప్రతికూలంగా ఉన్నను అతని వాగ్దానములు తప్పక నెరవేరును. నాకు ఎవరి సహాయ సహకారములు లభించకున్నను నాతో చేసిన వాగ్దానము నెరవేర్చును. ఎవరి శక్తి, యుక్తులు బలహీనంగా నుండునో వారి వాగ్దానములు అసంపూర్తిగా నుండును. కాని మన అల్లాహ్‌లో ఎలాంటి బలహీనతలు లేవు. అతడు సర్వ శక్తివంతుడు. అతని అధికారము కొనసాగును. ఈ అంశాలపైనే మన జమాఅత్ సభ్యులు విశ్వాసాన్ని కూడగట్టుకొనవలెను.

ఏవిధముగానైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం అనుచరులు మక్కా నుండి మదీనా, ఏబిసీనియాకు వలసలు వెళ్లినను చివరికి వారందరిని ఒకే చోట ఏకం చేసినట్లు, కొన్ని సందర్భాలలో ఆ విధముగానే జమాఅత్‌కు కష్టములు వచ్చును. అలాగే అసమ్మతి స్థితులు నెలకొనును. పరీక్షించడం అల్లాహ్ ఆనవాయితి. "మతా నస్రుల్లాహి" (బఖరహ్:215) సహాయములు ఎప్పుడు అందును అని ఎదురుచూచు విధముగా ప్రకంపణలు వచ్చును. ఈ స్థితిలో కొందరు ఇవి అసత్య వాగ్దానములనే భావనల వైపు మ్రొగ్గు చూపెదరు. కాని చివరికి అల్లాహ్ వాగ్దానం నెరవేరును.

ఈ పరంపర సమయానుకూలంగానే అల్లాహ్ హస్తముల ద్వారా స్థాపించబడినది. ఒకవేళ ఇతర నిదర్శనములను ప్రస్థావించకున్నను, సమయానుకూలతే అతిపెద్ద నిదర్శనము. శతాబ్దం గడిచి 20సం॥ అయినవి. క్రైస్తవుల అరాచక సమయంలో మసీహ్ ఆవిర్భవించునను అల్లాహ్ వాగ్దానము ఖురాన్, మరియు హదీసులలో గలదు. నేడు మితిమీరిన ఈ అరాచకాలను చూడుము. ..............ఈ స్థితిలో కూడ అల్లాహ్ సహాయంను అందించకూడదా? వీరి దుష్కర్మలను చూడుము. పేరుకు మాత్రం ముస్లింలు. కాని వీరి చేష్టలు మాత్రం మత్తు పదార్ధములు, మారక ద్రవ్యములు వంటి మత్తులో తూలుచున్నారు. క్రైస్తవులు కూడ ఈ సమయమునే నిర్ధారించి వేచియున్నారు. దైవానుగ్రహం గలవారు కూడ పై విధముగానే పేర్కొన్నారు. సమయం, సూచనలు కూడ ఈ విషయమునే సూచించుచున్నవి. ఈ స్థితిలో కూడ అల్లాహ్ దృష్టి క్రేందీకరించనిచో ప్రపంచములో దుర్మార్గం లేదా క్రైస్తవులు మాత్రమే రాజ్యమేలుదురు. ఎవరైతే అల్లాహ్‌పై, ఖురాన్‌పై విశ్వాసంను పెంచుకుందురో వారు తప్పకుండ ఈ విషయాన్ని స్వీకరించుదురు. కాని ఎవరైతే యూదుల వలే సమయమును దాటవేయుదురో వారు నష్టపోవుదురు.

అనేక నిదర్శనములకు కేవలం ఒక ఆధారమునే ప్రతికూలంగా చూపుతున్నారు. కాని ఎప్పుడైతే ప్రజలు అసాంఘీకులుగా మారుదురో అప్పుడే సంస్కర్తలు అవతరించుదురను వాస్తవాన్నికూడ ఈ మూర్ఖులు గ్రహించడం లేదు. ఈ స్థితిలో అసాంఘీకుల ఐక్యత, మరియు సాక్ష్యం ఏ ప్రయోజనాన్ని చేకూర్చును. ఇది ఇస్లాంనకు వసంత ఋతువు. ఒకవేళ నేను మౌనం పాటించినను, అల్లాహ్ తన కర్తవ్యమును నెరవేర్చుతు సాగిపోవును. వాస్తవానికి నేను ఏమి చేయడం లేదు, అన్నితానే చేస్తున్నాడు. నేను కేవలం పుణ్యం కోసమే మీకు ఉపదేశించుచున్నాను, వ్రాయుచున్నాను. నేడు అతని అనుగ్రహపు దారులు తెరుచుకున్నవి, అల్లాహ్ కోరుకున్నది తప్పక సాధించుకొనును. ..........వేల జనులు కేవలం స్వప్నం ద్వారనే బైఅత్ చేసిరి, వారికి నచ్చజెప్పువారు, అవగాహన కల్పించువారు ఎవ్వరు లేరు. చివరికి దేవుడే వారికి సహాయం చేయుచున్నాడు. ఇదంతయు నెరవేర్చుటకు నాకు శక్తి యున్నదా? ఇదంతయు అతని హస్తముల ద్వారనే కొనసాగుచున్నది.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 581-583 ప్రచురణ రబ్వా 2003)

# జుమా ప్రసంగము

ఇది మనకు ప్రత్యేకముగా జమాఅత్ పనులు అప్పగించబడిన జీవిత సమర్పితులకు ఆదర్శము. వీరిలో కూడ మురబ్బీలు మొదటి స్థానంలో యున్నారు. తమ ఆరోగ్యమును రక్షించుకొనుటకు, కష్టజీవి అగుటకు వ్యాయామం లేదా క్రమం తప్పకుండా వాయు విహారానికి వెళ్లవలెను. సమయభావము వలన లేదా మరో కారణముచే వాయు విహారానికి వెళ్లలేనిచో కొంత సమయము వ్యాయామానికి తప్పక కేటాయించవలెను.

ఏది ఏమైనప్పటికి మనకు ఆరోగ్యవంతులైన జీవిత సమర్పితులు, మురబ్బీలు అవసరం. కనుక ఈ కోణములో శ్రద్ధ చూపవలెను. తమ విధులను సక్రమంగా నిర్వర్తించుటకు తమ ఆరోగ్యము పట్ల నిర్లక్ష్యము వహించరాదు.

ప్రత్యేకించి వక్తలు, మురబ్బీలు ప్రచార కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు గట్టిగా మాట్లాడవలసి ఉంటుందని గుర్తుంచుకోవాలి. బీద దేశాలలో స్పీకర్‌లను ఏర్పాటు చేయలేని పరిస్థితులు కూడ అప్పుడప్పుడు ఎదురవుతుంటాయి. ప్రాచీన కాలంలో స్పీకర్‌లు ఉండేవి కావు. సమావేశాలలో మాటలను చేరవేయుటకు చాలా కష్టపడేవారు. అందుకోసం వారు ప్రజల వరకు మాటలను చేరవేయుటకు ప్రాక్టిస్ కూడ చేసేవారు.

కావున సత్కార్యములలో వృద్ధి చెందుతు తమ స్థితి గతులను అల్లాహ్ తాలా ఆదేశాను సారంగా స్థిరపర్చుకొను ప్రజలే తల్లుల వలె తమ ప్రార్ధనలలో, దు:ఆలలో తగ్గుదల ఏర్పడినచో దానిని పాపముగా భావించెదరు. అంతేగాకుండా చికత్స చేయలేని జబ్బుగా ఎక్కడ మారుతుందోనని ఆవేదన చెందుతుంటారు.

కనుక ఈ విషయమును గుర్తుంచుకొని తమ ఉపకారులు, వారి సంతానము కొరకు ప్రత్యేకంగా దుఆ చేయవలెను. ఆనందము, దుఃఖ సమయమున వారిని స్మరించుకోవలెను. జమాఅత్ సభ్యుల పట్ల సాధారణంగా మనము ఆనందము, దుఃఖమును వ్యక్తపరచవలెను. ఎందుకనగా జమాఅత్ కూడ ఒక ప్రాణి వంటిది. జమాఅత్ ప్రతి సభ్యుని బాధను, ఆనందమును గుర్తించినప్పుడే మనకు కూడ ఆనందము, బాధ కల్గుతుంది. ఏర్పడును. అప్పుడే జమాఅత్‌లో ఐక్యతమత్యం ఏర్పడుతుంది.

నేడు లక్షల సంఖ్యలలో ప్రచురించడం వలన బహిర్గతమయ్యే ప్రభావంను మనము చూస్తునే ఉన్నాము. అందువలన కొందరు వ్యక్తులు కొన్ని సందర్భాలలో వార్త ప్రతికలో ప్రకటణలు ఇవ్వడం వలన లాభము ఏమిటని? ప్రశ్నించెదరు. ప్రకటణల ద్వారా తప్పకుండా ఫలితము ఉంటుంది. ఎందుకనగా ఆ వార్త పత్రికల ద్వారా ప్రజలలో జమాఅత్ యొక్క పరిచయం పెరుగుతుంది. అదే కర పత్రముల ద్వారా రెండు మాసములలో ఎంత స్థాయిలో మనము జమాఅత్ సందేశమును చేరవేయగలమో, వార్త పత్రికల ద్వారా కేవలం ఒక్క రోజులోనే మనము ఆ సందేశమును చేరవేయగలము.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 జులై 2016 ( 22 వఫా 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు కష్టించుట, వ్యాయామ అలవాట్లు, ఆరోగ్యమును కాపాడుకొనుటను, శరీరమును చురుకుగా యుంచుటకు ఏమి చేసేవారు అనే అంశములను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. వారు సోమరులు కానేకాదు. ఎంతగానో కష్టించే, శ్రమించే వారు. విడిగా యుండుటకు చాలా ఇష్టడే వారైనను కష్ట పడుటకు వెనకాడేవారు కాదు. వారు ప్రయాణము చేయదలచినప్పుడు అశ్వమును ఉద్యోగికిచ్చి ముందుకు పంపి అనేక సార్లు తాము నడిచే 20, 25 మైళ్లు ప్రయాణము చేసి గమ్యమునకు చేరేవారు. తరచుగా వారు నడిచే ప్రయాణము చేసేవారు. వాహనమును తక్కువే ఉపయోగించే వారు. నడిచే ఈ అలవాటు వారికి జీవితాంతం యుండెను. 70 సం॥ల వయసు దాటిన తరువాత వారికి జబ్బు చేసినను స్వచ్ఛమైన గాలి పీల్చుటకు రోజు వెళ్లేవారు. 4,5 మైళ్లు ప్రతి రోజు నడిచి వచ్చేవారు. కొన్ని సార్లు 7 మైళ్లు నడిచి వచ్చేవారు. వృద్ధాప్యము రాక ముందు ఫజర్ నమాజ్ కంటే ముందే నిద్ర లేచి విహారానికి వెళ్లేవారని వారు తెలిపేది. ఖాదియాన్ నుండి 5.5 మైళ్లు దూరాన యున్న వడాలా చేరుకున్న తరువాత ఫజర్ నమాజ్ సమయము అయ్యేది.

(సేకరణః రివువూ ఆఫ్ రిలీజియన్ ఉర్దు నవంబర్ 1916 సంపుటి 15, సంచిక 11, పుట 402)

ఇది మనకు ప్రత్యేకముగా జమాఅత్ పనులు అప్పగించబడిన జీవిత సమర్పితులకు ఆదర్శము. వీరిలో కూడ మురబ్బీలు మొదటి స్థానంలో యున్నారు. తమ ఆరోగ్యమును రక్షించుకొనుటకు, కష్టజీవి అగుటకు వ్యాయామం లేదా క్రమం తప్పకుండా వాయు విహారానికి వెళ్లవలెను. సమయభావము వలన లేదా మరో కారణముచే వాయు విహారానికి వెళ్లలేనిచో కొంత సమయము వ్యాయామానికి తప్పక కేటాయించవలెను. యువకులైన కొందరు ముబల్లిఘల శరీరమును పరిశీలించినచో వారు వ్యాయామం చేయడం లేదని తెలుస్తుంది. వారిని ప్రశ్నించినప్పుడు మేము వ్యాయామం చేసేవారము, కాని కొద్ది రోజుల నుండి చేయడం లేదని సమాధానం ఇచ్చెదరు. మన ముబల్లిఘ్‌లు, మురబ్బీలకు గల భాధ్యతల దృష్ట్యా వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తు వారి ఆరోగ్యమును కాపాడుకొంటు చురుకుగా, ఉత్సాహంగా ఉండుటకు తగు జాగ్రతలు తీసుకోవాలి. ఇతర దేశాల జామియాలో విద్యాభ్యాసం ముగించుకొన్న ముబల్లిఘ్‌లను రబ్వా పంపించడం జరుగుతుంది. అచట వారికి ఆరోగ్యపరీక్షలు చేయడం జరుగుతుంది. అచటి కార్డియాలజిస్ట్‌గా భాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ నూరిగారు అల్లాహ్ తాలా అనుగ్రహంతో మన మురబ్బీలు చాలా మంచివారని, కాని బరువు దృష్ట్యా వారు అదిక బరువును కల్గియున్నారని, వారికి నేటి నుండే ఆరోగ్య పరిరక్షన గూర్చి శ్రద్ధ కల్పించాలి, లేనిచో మైదానంలోకి వెళ్ళిన పిదప వారు అతిగా నిర్లక్ష్యం వహించెదరని ఇది వారి ఆరోగ్యానికి హానికరమని నాకు ఉత్తరములు వ్రాస్తుంటారు.

కావున నేను తెల్పునది ఏమనగా మన మురబ్బీలు, జీవిత సమర్పితులు ఏదేని ఒక వ్యాయామం తప్పక అలవర్చు కోవలెను. మరో విషయమేమనగా ఈ పశ్చిమ దేశములలో ఆరోగ్యానికి హానికరమైన ఆహారము సర్వసాధారణము. దీని నుండి దూరముండవలెను. ఒకవేళ వంటరిగా ఉన్నచో, ఫ్యామిలి తోడు లేకున్నచో, మిషన్ హౌజ్‌లో ఉంటున్నచో మురబ్బీలకు తప్పకుండ కొంత సమయం లభిస్తుంది, ఆ సమయంలో ఒక మురబ్బీకి వంట చేయడం కూడ కొంతైనా రావలెను. నేనిలా మీకు ఉపదేశము మాత్రమే చేయడం లేదు. అల్లాహ్ తఆలా కృపానుసారము

నేను క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాను. ఏది ఏమైనప్పటికి మనకు ఆరోగ్యవంతులైన జీవిత సమర్పితులు, మురబ్బీలు అవసరం. కనుక ఈ కోణములో శ్రద్ధ చూపవలెను. తమ విధులను సక్రమంగా నిర్వర్తించుటకు తమ ఆరోగ్యము పట్ల నిర్లక్ష్యము వహించరాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను ఆధారం చేసుకొని హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరో సంఘటనను ఈ విధముగా తెల్పిరిః నేడు మనము స్పీకర్‌లలో మాట్లాడుతు మన మాటలను నలుగురి చేరవేస్తుంటాము, అందువలన మనలో అనేకులకు పెద్దగా మాట్లాడ వలసిన అవసరం ఏమియు ఉండదు. లేదా కొద్దిగా గట్టిగా మాట్లాడగలము. ప్రత్యేకించి వక్తలు, మురబ్బీలు ప్రచార కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు గట్టిగా మాట్లాడవలసి ఉంటుందని గుర్తుంచుకోవాలి. బీద దేశాలలో స్పీకర్‌లను ఏర్పాటు చేయలేని పరిస్థితులు కూడ అప్పుడప్పుడు ఎదురవుతుంటాయి. ప్రాచీన కాలంలో స్పీకర్‌లు ఉండేవి కావు. సమావేశాలలో మాటలను చేరవేయుటకు చాలా కష్టపడేవారు. అందుకోసం వారు ప్రజల వరకు మాటలను చేరవేయుటకు ప్రాక్టిస్ కూడ చేసేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు సాధారణ రోజులలో నెమ్మదిగా మాట్లాడేవారు. కాని అవసరమును బట్టి ఇస్లాం బోధనలను వ్యాపింప జేయుటకు వారు ఏవిధముగా ప్రయత్నించేవారో ఆ చిత్రమును హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు ఇలా వివరించిరి. “హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) లాహోరులో ఉపన్యసించుటకు సిద్ధమవుతున్నప్పుడు లాహోర్‌లో ఉపన్యసించే ప్రాంగణం జనులతో నిండిపోయినది. సమూహం ఎంతగా ఉండేననగా ప్రాంగణపు ద్వారములు తెరవబడినవి, పైగా వరండాలో కూడ సామియానాలు వేసిరి. అయినను జనులు ఆ ప్రాంగణమంతయు నిండిపోయిరి. ఉపన్యాసం ప్రారంభించినప్పుడు వారి గొంతు నెమ్మదిగా నుండెను. కొందరు వినబడడం లేదని అల్లరి కూడ చేయసాగిరి. కాని కొద్ది సేపటికే వారు ఎంత గట్టిగా ఉపన్యసించ సాగిరనగా వారి ఉపన్యాసమును వినువారికి ఆకాశం నుండి ఎవరో శంఖం పూరించిన శబ్దం వలె వినిపించ సాగెను. ప్రజలు నిశబ్దమును వహించిరి. మరల వారు ఇట్లనిరి, గొంతెత్తి ప్రసంగించడం కూడ ధార్మిక సేవలోని ఒక భాగమే.

(అల్ ఫజల్ 2 మార్చి 1960, సంపుటి 14/46 సంచిక 49 పుట2)

కొన్ని సార్లు ధార్మిక సేవ కొరకు గొంతెత్తి మాట్లాడవలసి ఉంటుంది. అందువలనే ఎవరిపై ఈ భాధ్యత గలదో వారు దీని అభ్యాసంనకు ప్రయత్నించవలెను.

కొన్ని సార్లు ఎంతో వ్యాకులతతో కొందరిట్లందురు. మా సత్కార్య స్థితి ఒకే విధముగా యుండదు. ఎంతో కలత చెందుచున్నాము. మానవుడు ఈ విధముగా ఆత్మ పరిశీలన చేసుకొంటూ నాలో సత్కార్య తగ్గుదల ఎందుకు కలిగినదని వ్యాకులత చెందు విషయము మంచిదే. ఈ వ్యాకులత ఎక్కువ సమయము యుండక చికిత్సకు ఉపకరించవలెను. మొత్తమునకు ఇది చాలా మంచి లక్షణం. కాని కొన్ని సందర్భాలలో చేడు దరి చేరకున్నను, సత్కార్య స్థితిలో ఎచ్చు తగ్గులు వస్తుంటాయి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వారి ఒక అనుచరుడు వచ్చి ఇట్లనెను. నేను దాంబికుడను. నేను మీ సమావేశములో కూర్చొనియుండగా నా స్థితొక విధముగా యుండును. మీ సమావేశము నుండి బయటికి వెళ్ళిన తరువాత నా స్థితి మరొక విధముగా యుండును. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇదే ఒక విశ్వాసి లక్షణము. నీవు దాంబికుడవు కాదు.

(సేకరణః సునన్ తిర్మిజి, అబ్‌వాబుల్ ఖయామతి, వ రకాయిక్, బాబ్ మన హదీస్ సంఖ్య 2514)

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిదిలో హృదయ శుద్ధితో కూర్చునేవారు, ఏదైన నేర్చుకొనుటకు ఆసక్తి కల్గిన వారు అల్లాహ్ తాలా అనుగ్రహంను పొందుటకు ఉపస్థితులయ్యే వారు. వారిపై ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిశుద్ధ ఆత్మ, వారి సామీప్యం తప్పక ప్రభావం చూపేవి. వారిపై చూపినవి కూడ. కాని వారు వారి సన్నిది నుండి దూరం అయినచో వారి సత్కార్య స్థితిలో ఎచ్చు తగ్గులు ఉండేవి. కాని మొత్తానికి వారి హృదయంలో దైవభీతి యుండేది. స్వచ్ఛత యుండేది. అందు కొరకే వారి హృదయంలో సత్కార్యపు ఎచ్చు తగ్గుల పరంపర అధికమయి ధార్మికం నుండి ఎక్కడ దూరం అవుతామోనని, ఎక్కడ దాంభికత్వం చేరుతుందో అనే ఆందోళన వారికి కల్గేది, ఇది అనుచరుల లక్షణం. ఈ స్వభావం ఏర్పడినప్పుడే మానవుడు దు:ఆల వైపు, ప్రాయశ్చిత్తం వైపు మరలి తన లోపాలను చక్కదిద్దు కోగలడు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఈ అంశంను మరొక చోట ప్రస్తావిస్తు ఇట్లనిరి: “ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పేవారు, కొందరి పిల్లల ఆరోగ్యం తల్లి దండ్రుల దృష్ట్య మంచిగానే ఉంటుంది. ఏదైన జరిగినప్పుడు అది కొద్ది మోతాదులో ఉన్నను ఎంతో జరిగినదనే ఆవేదన తల్లికి కల్గుతుంది. అందువలన ఆ తల్లి తన బాలుడికి సరైన చికత్స చేయిస్తుంది. ఆ విధముగా బాలుడు అనారొగ్యము నుండి కాపాడబడును. కాని కొందరు తల్లులకు వారి పిల్లలు అనారోగ్యము చెందిన విషయం చాలా ఆలస్యంగా జబ్బు అధికమై స్థాయి, వైద్యం నుండి చేయి దాటిన తరువాత తెలుస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి, మొత్తానికి తల్లి భయం కూడ బాలుని ఆరోగ్యమునకు లాభము చేకూర్చుతుంది. అదే విధముగా తమ స్వభావంలో ఏమైన అనారోగ్యం ఉండకూడదనే భయం కూడ మానవునికి లాభము చేకూర్చుతుంది. ఈ విధముగా మానవుడు కష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధమవును. తనను తాను ఇతరుల దాడుల నుండి రక్షించుకొనును.

(సేకరణః అల్ ఫజల్ 7 ఆగష్టు 1949, సంపుటి 3, సంచిక 180, పుట 4)

కావున సత్కార్యములలో వృద్ధి చెందుతు తమ స్థితి గతులను అల్లాహ్ తాలా ఆదేశాను సారంగా స్థిరపర్చుకొను ప్రజలే తల్లుల వలే తమ ప్రార్ధనలలో, దు:ఆలలో తగ్గుదల ఏర్పడినచో దానిని పాపముగా భావించెదరు. అంతేగాకుండా చికత్స చేయలేని జబ్బుగా ఎక్కడ మారుతుందోనని ఆవేదన చెందుతుంటారు. ఆ౦ హజ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతో అదృష్టవంతులు. వారు తమ స్థితిని గ్రహించి కలత చెంది వారి (స) సేవలో హజరయ్యేవారు. ఆ౦ హజ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన తమ చికిత్స చేసుకునేవారు. కాని మనము ఈ కలత చెందుచూ తమ ప్రార్థనలు, దుఆలు, క్షమాపణ పద్ధతిని సదా అవలంభించవలెను. ఈ విధముగా తమ చికిత్స చేసుకొంటుండవలెను. మనకు అపోహ యున్నను ఈ అపోహ నిర్లక్ష్యము కంటే మంచిదే. ఎందుకనగా కొన్ని సార్లు నిర్లక్ష్యము అల్లాహ్ తఆలా నుండి దూరము తీసుకెళ్లును. అనంతరం క్రమేణ మనము ధర్మము నుండి కూడ దూరమగుదుము. ఇలా చికిత్స చేయలేని ఆధ్యాత్మిక రోగమునకు గురి అగుదుము. ఈ విధముగా తమ సత్కార్యముల వైపు చాలా దృష్టి సారించవలసిన అవసరమున్నది.

ఆనందము, దుఃఖము భావముతో ముడిపడియున్నదని తెలుపు అంశమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఉదా॥ ఒకరి గృహములో వివాహమున్నచో ఆ వివాహ ఆనందము కొరకు ఋణము తీసుకోవలసి వచ్చినను అతడు ఋణము తీసుకొని ఆనందము జరుపుకొనుటకు ప్రయత్నించును. అతని సమీపులు కూడ అతని ఆనందములో భాగస్వాములవుతారు. కాని దీనితో సంబంధము లేని మరో వ్యక్తికి ఆ వ్యక్తి ఆనందపడుట లేదా అతని వంశీకులు ఆనందపడుట లేదా అతని సమీపులు ఆనందపడుట, అందుకు వారు తమను తాము కష్టములో పడేసుకొనుట లేదా ఋణము తీసుకొనుట ఎలాంటి ప్రాధాన్యతను కలిగించదు. ఇదే విధముగా ఒక వ్యక్తి తన కుటుంబ పోషకునిగా యుండి మరణించినచో అతని కుటుంబమునకు తీవ్ర శోకము మిగులును. కాని ఇతనితో సబంధము లేని ఇతరులకు అతని మరణము ఎలాంటి ప్రాధాన్యత సంతరించదు. వేలాది జనులు రోజు మరణింతురు. కాని మనకు పరిచయం లేని వారి గురించి తెలిసినను ఎలాంటి భావములు కలుగవు. కాని మన సమీపులు ఎవరైనా మృతి చెందినచో చాలా బాధ కలుగును. మరి కొందరు ప్రజలను బాధలకు గురి చేసిన వారు కూడ ఉందురు. ఉదా॥ దోపిడి దారులు, ఉగ్రవాదులు. వీరు మరణించినచో ఒక వర్గము వారికి బాధ కన్న సంతోషమే ఎక్కువ కల్గును. కాని వారి బందువులకు మాత్రం వారి మరణం కూడ బాధనే కల్గించును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ భావముల పరంపర విచిత్రముగా నుండును. దీనిని గమనించినచో ఆసక్తికర ప్రభావము

కలుగును. ఒక విషయము ఒకరి కొరకు ఆనంద ఘడియ కాగా మరో వ్యక్తికి తీరని దుఃఖమునకు కారణమగును. మరి కొందరికి ఏ ఒక్కరి విషయములో బాధ కలుగదు, సంతోషం కలుగదు. వారిట్లనిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశమును నాకు ఒక్క వాక్యముతో అవగాహన కల్పించిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రమం తప్పకుండా దినపత్రికలు పఠించేవారు. ధర్మ కార్యములు అప్పగించబడిన మన లాంటి వ్యక్తులకు ఇందులో గుణపాఠం గలదు. వారు క్రమం తప్పకుండా దినపత్రికలు పఠించవలెను. చిన్న చిన్న వార్తలు కూడ చదవవలెను. ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారు క్రమం తప్పకుండా దినత్రికలు పఠించేవారు. ఇది 1907 సం॥ నాటి విషయము. దినపత్రిక పఠించుచు మహ్మూద్ అని నన్ను పిలిచిరి. నేను చేరుకోగానే ఒక వ్యక్తి చనిపోయినాడని నాకు వార్త వినిపించిరి. నాకతని పేరు గుర్తు లేదు. ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. విని నాకు నవ్వు ఆగలేదు. నాకేమిటని నేనంటిని. హ్జ్రత్ గారిట్లనిరి. ఇతని గృహము శోకసముద్రమై ఉండవచ్చును. నాకేమిటని నీవంటావా? ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. దీనికి కారణమేమిటి ? దీనికి కారణమేమిటనగా సంబంధము లేనందున అతనికి బాధ కలుగలేదు. ఇదే విధముగా ఏదైనా సంతోషకర విషయమున్నను సంతోషము కలుగదు. హ్జ్రత్ హకీం నూరొద్దిన్ (ర) గారి కుమారుడైన మియాఁ అబ్దుస్సలాం గారి ని:ఖా సమయంలో ఈ విషయమును హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) వివరించిరి. అంతేగాకుండా మరల వారు ఇట్లనిరి, ఒకవేళ హ్జ్రత్ హకీం నూరొద్దిన్ ఖలీఫా గారు జీవించి ఉన్నచో ఈ సంతోష సమయంలో ఎంతో ఆనంధించేవారు. ఎన్నో దు:ఆలు చేసేవారు. ఆ విధముగా ఇతరులకు కూడ దు:ఆలు చేయవలెననే ఎంతో ప్రోత్సాహం కల్గెది. ఈ ఘడియా, ఈ వేడుక మన హృదయంలో ఎంతో ప్రభావాన్ని చూపించేవి. మనపై ప్రేమ గలవారు, మన కోసం ఎంతగా దు:ఆలు చేస్తారో మనకు తెలిసి వచ్చెది. ఈ విషయం మన శరీరంలోని అనువణును పులకరింపజేస్తుంది.

(అల్ ఫజల్ 2 నవంబర్ 1922, సంపుటి 10, సంచిక 35, పుట 5)

కనుక ఈ విషయమును గుర్తుంచుకొని తమ ఉపకారులు, వారి సంతానము కొరకు ప్రత్యేకంగా దుఆ చేయవలెను. ఆనందము, దుఃఖ సమయమున వారిని స్మరించుకోవలెను. జమాఅత్ సభ్యుల పట్ల సాధారణంగా మనము ఆనందము, దుఃఖమును వ్యక్తపరచవలెను. ఎందుకనగా జమాఅత్ కూడ ఒక ప్రాణి వంటిది. జమాఅత్ ప్రతి సభ్యుని బాధను, ఆనందమును గుర్తించినపుడే మనకు కూడ ఆనందము, బాధ కల్గుతుంది. ఏర్పడును. అప్పుడే జమాఅత్‌లో ఐక్యతమత్యం ఏర్పడుతుంది.

హ్జ్రత్ హకీం నూరొద్దిన్ (ర) ప్రథమ ఖలీఫా గారి వినయంను గూర్చిన ఒక సంఘటనను హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విధముగా తెల్పిరి: "ప్రథమ ఖలీఫా గారి గూర్చి నాకు గుర్తున్న విషయం ఏమనగా అబ్దుల్ హకీం పట్యాల్వి మార్గ భ్రష్టత్వంను స్వీకరించక ముందు అహ్మదియునిగా ఉన్న రోజులలో మొదటి ఖలీఫా గారు వారిని చాలా ఇష్టపడేవారు, అబ్దుల్ హకీం కూడ మౌల్వి గారితో చాలా సన్నిహిత సంబంధాలను కొనసాగించే వారు. వారి మధ్య సన్నిహిత సంబంధాలు ఎంతగా ఉండేవనగా అతడు తరువాత కాలంలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తిరస్కరించిన కూడ "మీ జమాఅత్‌లో కేవలం మౌల్వి నూరొద్దిన్ గారు కాకుండా మరెవ్వరు కూడ అనుచర వర్గంతో పోలికలు కల్గినవారు లేరని" వ్రాసినాడు. ఈ వ్యక్తి జమాఅత్ కొరకు చాలా గర్వించ దగినవారు. ( హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి) అబ్దుల్ హకీం పట్యాల్వి ఒక వివరణ(తఫ్సీర్)ను కూడ వ్రాసెను. అందులో వారు చాలా వరకు హ్జ్రత్ హకీం నూరొద్దిన్ (ర) గారిని అడిగి తెలుసుకొని వ్రాసినను అబ్దుల్ హకీం మత భ్రష్టత్వంను స్వీకరించిన పిదప మౌల్వి గారు కంగారుపడచు తన శిష్యులను పిలిచి మీరు త్వరగా వెళ్లి నా గ్రంథాలయము నుండి అబ్దుల్ హకీం తఫ్సీర్‌ను వెంటనే తొలగించండని ఆదేశించిరి. ఆ తఫ్సీర్ వలన అల్లాహ్ తాలా నాపై ఆగ్రహం చూపించవచ్చునని భయంనోందేవారు. ( హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి) వాస్తవానికి అది పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క తఫ్సీర్ మాత్రమే, అందులో గల అనేక సూక్తులకు వివరణ హ్జ్రత్ మౌల్వి గారినే అడిగి తెలుసుకొనిరి. అయినను ఆ తఫ్సీర్ ఉండడం వలన అల్లాహ్ తాలా వారి(ర) పై ఎక్కడ ఆగ్రహించునో అనే భయంతో వారు తమ గ్రంథాలయము నుండి ఆ తఫ్సీర్‌ను తొలగించిరి. అంతేగాకా ఆ పుస్తకం గ్రంథాలయంలో ఉన్నచో ఇతర పుస్తకాలను కూడ ఎక్కడ మలినం చేయునో అని భయం నొందిరి".

(అల్ ఫజల్ 21 జూన్ 1944. సంపుటి 22, సంచిక 143, పుట 1)

ఇది ధార్మిక పౌరుషం, దైవ భీతి. మనందరికి ఇది ఒక ఉదాహరణ.

జమాఅత్ పరంగా ఒకరిని శిక్షించినప్పుడు లేదా ఒకరిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నప్పుడు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినప్పుడు నాకు వ్యతిరేకంగా చేపట్టిన ఫలానా చర్య పొరపాటు, ఫలానా వ్యక్తికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోక పక్షపాతం వహించిరని కొందరు విమర్శిస్తుంటారు. ఇటువంటి విమర్శలు కొత్తేమి కాదు. ప్రతి కాలములో ఇలా విమర్శించేవారు ఉండేవారు. నేడు కూడ ఇలా విమర్శిస్తున్నారు. గతములో కూడ ఇలా విమర్శించేవారు. ఇటువంటి వ్యక్తుల గురించి తెలుపుచు హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వాస్తవమేమనగా వ్యవస్థ మనుగడకు ఏకాభిప్రాయాల ఒక పరిధి యుండును. ఒక భేదాభిప్రాయము పెద్దగా కనిపించవచ్చును. కాని ఆ భేదాభిప్రాయము పీడనముకు కారణము కానిచో ఆ విభేదము గల వ్యక్తిని జమాఅత్‌లో యుండుటకు అనుమతించవచ్చును. కాని మరో వ్యక్తి చిన్న విభేదము కలిగియున్నను అతని విభేదము పీడనమునకు కారణమైనచో అతన్ని జమాఅత్ నుండి బహిష్కరించ వలసివచ్చును. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒక స్నేహితుడు ఒకసారి ఇట్లడిగెను. నేనిప్పుడే షీయ వర్గమును వీడి వచ్చినాను. హ్జ్రత్ అలీ (రజి)ను హ్జ్రత్ అబూబకర్ (రజి), హ్జ్రత్ ఉమర్ (రజి) కంటే గొప్పగా భావింతును. ఎందుకనగా నాపై షీయ వర్గ ప్రభావము అధికముగా యున్నది. ఈ విశ్వాసము కలిగి యుండి నేను మీ బైఅత్ చేయగలనా? మీరు బైఅత్ చేయవచ్చునని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి సమాధానమిచ్చిరి. కాని దీనికి విరుద్ధముగా ఒక సారి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొందరు వ్యక్తులను శిక్షలో భాగంగా ఖాదియాన్ విడిచి వెళ్లాలని ఆదేశించిరి లేదా వారి గురించి ఒక కరపత్రము ముద్రించిరి. కారణమేమిటనగా వారు ఐదు పర్యాములు నమాజులలో పాల్గొనేవారు కాదు. వారి సమావేశములలో గుడ్డుడి, అనవసర మాటలు కొనసాగేవి. హ్జ్రత్ అలి (ర) ను హ్జ్రత్ అబూబకర్ (ర) కన్న గొప్పవారిగా భావించుటలో మరియు గుడ్డుడి సేవించుటలో ఏది సమస్యాత్మక విషయమో మీరే చెప్పండి. అందరు ముక్త కంఠంతో హ్జ్రత్ అలి(ర) ను హ్జ్రత్ అబూబకర్ (ర) కన్న గొప్పగా భావించుటయే పెద్ద విషయమందురు. గుడ్డుడిని సేవించుటను చిన్న విషయం అందురు. కాని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక పెద్ద విభేదము కల్గిన వ్యక్తిని తన బైఅత్ చేయుటకు అనుమతి నిచ్చిరి. నమాజ్‌లు సల్పని వారిని, గుడ్డుడి సేవించు వారిని, అనవసరపు విషయాలలో తల దూర్చుతు సమయంను వృదా చేయువారిని ఖాదియాన్ నుండి బహిష్కరించిరి. వాస్తవానికి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్వయంగా ఒక విందులో ఇలాంటి ఒక వస్తువును ఏర్పాటు చేయించిరి. తుర్కుల రాయభారి హుస్సెన్ కామి ఖాదియాన్‌కు వచ్చినప్పుడు అతని కొరకు ఈ ఏర్పాటు చేసిరి. (హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి:) నేను ఆ సమయంలో బాలుడిని. అయినను నాకు గుర్తున్న విషయం ఏమిటనగా ఒక విందులో హ్జ్రత్ మౌల్వి అబ్దుల్ కరీం గారు వీరికి దూమపానపు అలవాటు ఉన్నది, ఒకవేళ వీరికి మనం దూమపానం ఏర్పాటు చేయనిచో వారికి బాధ కల్గుతుందని తెలుపగా, హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అది మద్యము వలే నిషేధితమైన వస్తువు కానందున దానిని ఏర్పాటు చేయుటలో ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపిరి. మద్యము వలె నిషేధించబడని వస్తువును వినియోగించి నందుకు ఒక వ్యక్తిని వారు జమాఅత్ నుండి బహిష్కరించిరి. హ్జ్రత్ అలీ (రజి) కంటే హ్జ్రత్ అబూబకర్ (రజి)ను గొప్పగా భావించు విశ్వాసము తాము కలిగియుండి, హ్జ్రత్ అబూబకర్ (రజి) కంటే హ్జ్రత్ అలీ (రజి) ను గొప్పగా భావించే వ్యక్తికి బైఅత్ చేసే అనుమతినిచ్చిరి. వాస్తవమేమనగా కొన్ని విషయములు సందర్భానుసారము పెద్దగా యుండును, వాస్తవానికి అవి చిన్నవిగా యుండును. కాని కొన్ని

విషయములు సందర్భమును బట్టి చిన్నవిగా యుండును కాని అవి వాస్తవానికి పెద్ద ప్రభావము చూపును.

కనుక సందర్భమును బట్టి ఒక్కోసారి పెద్ద విషయమును విస్మరించబడును, చిన్న విషయముపై చర్యలు చేపట్టుదురు. కాని విమర్శలు చేసేవారు ఎన్నడు తెలివిని ఉపయోగించలేదు. కేవలం వారు విమర్శలు చేయుదురు.

(అల్ ఫజల్ 13 సెప్టెంబర్ 1961, సంపుటి 15/50, సంచిక 211, పుట4)

శిక్ష విధించబడిన వారికి కొందరు సహాయకులు లభింతురు. ఏ విషయము వలన వారికి శిక్ష లభించినదో వారికి తెలియనే తెలియదు. కనుక అనవసరముగా జోక్యము చేసుకోకూడదు లేదా సిఫారసులు చేయకూడదు. జమాఅత్ వ్యవస్థ భావించినచో సమీక్ష జరిపి క్షమించును కూడ. నేను చెప్పినట్లు ఇటువంటి విమర్శకులు నేడు కూడ యున్నారు. తప్పుడు పనులు చేస్తారు శిక్ష విధించినపుడు సంస్కరించుకొనే బదులు మరింత వ్యతిరేకంగా మాట్లాడుతారు. మేము ఇప్పుడెలా ఉన్నామో అలాగే ఉంటాము, కాని మమ్ములను జమాఅత్ వ్యవస్థలో భాగస్వాములు చేయాలని కూడ మొండిగా వాదిస్తుంటారు.

ఇచట మరల తెల్పునది ఏమనగా, తుర్కుల రాయభారి కొరకు అతని అవసరపు వస్తువును హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఏర్పాటు చేసినను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)నకు గుడ్గుడి, దూమపానం వంటివి ఇష్టము లేకుండేవి. కొన్ని సంధర్భాలలో వాటిని తమరు ద్వేషించేవారు.

ఏవిధముగా ప్రచారం చేయాలి, ప్రచారం కొరకు ఏయే మార్గాలను ఎంచుకోవాలి అనే విషయాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక సందర్భములో ఇట్లు తెల్పిరి: "ప్రచార నిర్వాహక వ్యవస్థ వారు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాని కర పత్రాలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటనల ద్వారా ప్రచారం చేసేవారు. ఆ ప్రకటనలు ఒకటి రెండు పేజిలుగా ఉండేవి. వాటి ద్వారా దేశంలోనే ఒక విప్లవం సృష్టించేవారు. వాటిని అదిక సంఖ్యలో ప్రచురించేవారు. ఆ కాలంలో అదిక సంఖ్యలో అనగా వెయ్యి, రెండు వేలుగా ప్రచురించేవారు. కొన్ని సంధర్భాలలో పది పది వేలలో ప్రచురించేవారు. నేడు మన జమాఅత్ ఇరవై రేట్లు అదికంగా గలదు. కావున నేడు ఈ ప్రకటణ ప్రతాలు 50 వేల నుండి లక్ష వరకు ప్రచురించినచో ప్రజల దృష్టిని ఏవిధముగా ఆకర్శించునో మనకు తెలుస్తుంది".

అల్లాహ్ తాలా దయ వలన నేడు కొన్ని ప్రాంతాలలో కొన్ని వార్తలు లక్ష్యల సంఖ్యలో, పదిలక్షల సంఖ్యలో ప్రచురించ బడుతున్నాయి. వాటి ప్రభావం ఇతర దేశాలపై కూడ చూపుతుంది. ప్రస్తుతం అమెరికా నుండి వచ్చిన నివేదిక ప్రకారం స్వీడన్ యొక్క వార్త ఏజెన్సి వారు తమ ప్రతినిధుల ద్వార అమేరిక జమాఅత్ సభ్యులతో సంప్రదించి స్వీడన్‌లో ఇస్లాం యొక్క ప్రచారం మీ జమాఅత్ ద్వారా పెద్ద ఎత్తున జరుగుచున్నది.ఇది ఎందుకు జరుగుచున్నది? ఎలా చేయుచున్నరో? తెలుసుకోవాలని ఉన్నది. కావున మేము మీ ఇంటర్వ్యు తీసుకొనుటకు సిద్దముగా ఉన్నామని తెల్పిరి. ఈ విధముగా కూడ ఇతర దేశాలలో ఆసక్తి పెరుగుతున్నది. నా పర్యటణల సమయంలో కూడ అచటి లక్షల జనులకు అహ్మదియ్యత్ ఇస్లాం సందేశం చేరుకున్నది. మొత్తమునకు ప్రకటణల ద్వారా, వార్తల ద్వారా, మీడియా ద్వారా చాలా విస్తృత స్థాయిలో సందేశము వ్యాపిస్తున్నది. సాధారణ కర పత్రముల ద్వార ఇంత పెద్ద మొత్తములో వ్యాపింప జేయలేము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లనిరి. " ఒకవేళ ప్రధమ సంవత్సరము 12 సార్లు ప్రకటణలు ప్రచురించినచో ఆ తరువాత సంవత్సరములో మూడు సార్లు ప్రకటణలు ప్రచురించినను. అవి రెండు లేదా మూడ పేజిల ప్రచురణలే అయినను, వాటిని రెండు లక్షలు లేదా మూడు లక్షల సంఖ్యలలో ప్రచురించినచో వాటి ప్రభావం ఎలా ఉండునో మనకు త్వరగా తెలిసి వస్తుంది."

(అల్‌ఫజల్ 11, జనవరి 1952, సంపుటి 6/46 సంచిక 10, పుట 4)

నేడు లక్షల సంఖ్యలలో ప్రచురించడం వలన బహిర్గతమయ్యే ప్రభావంను మనము చూస్తునే ఉన్నాము. అందువలన కొందరు వ్యక్తులు కొన్ని సందర్భాలలో వార్త ప్రతికలో ప్రకటణలు ఇవ్వడం వలన లాభము ఏమిటని? ప్రశ్నించెదరు. ప్రకటణల ద్వారా తప్పకుండా ఫలితము ఉంటుంది. ఎందుకనగా ఆ వార్త పత్రికల ద్వారా ప్రజలలో జమాఅత్ యొక్క పరిచయం పెరుగుతుంది. అదే కర పత్రముల ద్వారా రెండు మాసములలో ఎంత స్థాయిలో మనము జమాఅత్ సందేశమును చేరవేయగలమో, వార్త పత్రికల ద్వారా కేవలం ఒక్క రోజులోనే మనము ఆ సందేశమును చేరవేయగలము. అల్లాహ్ తాలా దయ వలన నేటి కాలంలో వార్త పత్రిక ద్వారా అధికంగా సందేశమును చేరవేయ గలము. నేను తెల్పినట్లు అనేక ప్రాంతాలలో ప్రచారం ఈ విధముగానే కొనసాగుతున్నది.

జమాఅత్ యొక్క ప్రెస్ & మీడియా శాఖ ద్వారా కూడ చాలా విస్తృత స్థాయిలో ప్రపంచములో అన్ని చోట్ల అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సందేశం చేరవేయుటలో కీలక పాత్రను పోషించుచున్నది. కావున ప్రచార విభాగం వారు ఈ పరిచయాల నుండి అధికంగా లాభాలు పొందుటకు ప్రయత్నించాలి. అంతేగాకుండా ఈ మాధ్యమాల ద్వార ఇస్లాం యొక్క వాస్తవమైన బోధనలను వ్యాపింప జేయవలెను. ఒక సారి పత్రికలో ప్రచురించాము కదా అని అలసత్వం వహించ కూడదు, ఆ ప్రచురణ ద్వార ప్రచార కార్యక్రమమును కొనసాగించవలెను. ఆ పరిచయంను ప్రచారం కొరకు వినియోగిస్తు, అందుకు తగిన నూతనమైన మార్గాలను అన్వేషించవలెను.

బాలల శిక్షణ కొరకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సారి ఒక వ్యాసము వ్రాసిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక కథను వ్రాసిరి. వారిట్లు వ్రాసిరి. "గౌ॥ గొప్ప ఇమామ్ నా విన్నపముపై నాకు 5 సెప్టెంబర్ 1898 తేదీన అసర్ నమాజ్ తరువాత నాకు ఒక కథను వినిపించిరి. అల్లాహ్ తఆలాను నమ్మడం వలన, విశ్వసించడం వలన, నిజమైన ధర్మబద్ధత అల్లాహ్ తఆలా అతని సంరక్షకుడిగా అయ్యేంత అర్హునిగా చేయును. ఎవరికి తెలియని విధంగా అతని అవసరాలను తీర్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. ఒక సత్పురుషుడు ప్రయాణములో ఎక్కడికో వెళ్లుచుండెను. ఒక అడవి నుండి వారు వెళ్లిరి. అక్కడ ఒక దొంగ యుండేవాడు. వచ్చి పోయే ప్రతి ప్రయాణికున్ని అతడు దోచుకునేవాడు. అతని అలవాటు ప్రకారము ఆ సత్పురుషున్ని కూడ దోచుకోసాగెను. అప్పుడు ఆ సత్పుర్పుషుడు ఇట్లనెను. وفی السماء رزقکم وما توعدون (అజ్జారియాత్:23) అనగా "నీ ఆహారము ఆకాశము నుండి వచ్చునని నీవు వాగ్దానము చేయబడితివి". కాని సత్కార్యములు చేయుట అనివార్యము. నీ ఆహారము ఆకాశములో గలదు. కాని నీవు అల్లాహ్ తఆలాను నమ్మి ధర్మబద్ధత పాటించుము. దొంగతనము వీడినచో అల్లాహ్ తఆలా నీ అవసరాలను పూర్తి చేయును, దొంగ ప్రభావితమై ఆ సత్పురుషున్ని వదిలిపెట్టెను. వారి మాటను కూడ ఆచరించడం మొదలు పెట్టెను. తద్వారా అతనికి బంగారము, వెండి పాత్రలలో రుచికరమైన వివిధ భోజనములు లభించడం మొదలయ్యెను. గతములో అతడు దొంగతనమునకు పాల్పడేవాడు, కానిప్పుడు దొంగతనము వీడి అల్లాహ్ తఆలాను నమ్మినందున బంగారము, వెండి పాత్రలలో భోజనము లభించడం మొదలయ్యెను. ఆహారము తినే పాత్రలను అతడు తన గుడిసె బయట పడేసేవాడు. దైవికముగా మరల అదే సత్పురుషుడు అక్కడి నుండి వెళ్లెను. ఇప్పుడు ఎంతో సత్కార్యునిగా మారిన ఆ దొంగ విషయము మొత్తం ఆ సత్పురుషునికి తెలిపెను. నాకు మరో సూక్తి చెప్పమని అనెను. ఆ సత్పురుషుడు فورب السماء والارض انہ لحق (అజ్జారియాత్:24) అనగా భూమ్యాకాశముల సంరక్షకుని ప్రమాణముగా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All
Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

ఇది సత్యమని అనెను. ఈ పవిత్ర పదములు విని అతనిపై ఎంత ప్రభావము పడెననగా అల్లాహ్ తఆలా వైభవమును గుర్తు చేసుకొని అతడు తల్లడిల్లి ప్రాణాలర్పించెను".

ఎనిమిది తొమ్మిది సంవత్సరముల వయసు గల ఒక బాలునికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథ వినిపించిరి. అనంతరం వారు కూడ తమ వ్యాసములో "ధర్మబద్ధత అవలంభించినచో ఎటువంటి ధనము లభించునని బాలలకే తెలుపుచున్నారు. భూమ్యాకాశములలో నివసించుచున్న వారందరిని అల్లాహ్ తఆలాయే పోషించుచున్నాడనుటలో అనుమానము లేదు. అతడు పవిత్ర, నిజమైన అల్లాహ్. అతడే మనందరిని పోషించుచున్నాడు. ఆ అల్లాహ్ తఆలాతోనే భయపడుము, అతన్నే నమ్ముము, సత్కార్యములను చేయుము".

(అల్ హకం 6,13 సెప్టంబర్ 1898 సంపుటి 2, పుట 26-27, పుట 11)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాంలో బాలల స్థితి ఇట్లుండెను. నేడు పెద్దలు కూడ అర్థము చేసుకొనుటకు కష్టమైన పాఠములు ఆ కాలములో వినిపించేవారు. కనుక మనలోని ప్రతి ఒక్కరు దీనిని గుర్తుంచుకోవలెను. నిష్టాపరతపై నడుచుటకు ప్రయత్నించవలెను. అతడే మనలను పోషించుచున్నాడని, మనకు ఆహారము నొసంగుచున్నాడని అల్లాహ్ తఆలాపై మనకు నమ్మకము యుండవలెను. దీనిపై ఆచరించవలెను. నిస్సందేహముగా అతడే పవిత్రమైన దేవుడు. అతనితోటే మనము భయపడవలెను, అనుక్షణం అతన్నే యాచించవలెను, అతని ఎదుటే మోకరిల్లవలెను, అతన్నే సదా నమ్మవలెను, ఈ సత్కార్యమును ఒక ముస్లిం తప్పక అవలంభించవలెను, విశ్వసించవలెను, దీనిని పాటించవలెను.

ఈ పాఠము పిల్లలకంటే ఎక్కువ పెద్దలకు అవసరమైనది. నేడు మనము ఈ విషయములను మరచిపోతున్నాము, కొన్ని సార్లు కొందరు నిష్టాపరత నుండి దూరమగుచున్నారు, అల్లాహ్ తఆలా కంటే ప్రజల పై కొన్ని సార్లు ఎక్కువ నమ్మకం కలగును. అసలు నమ్మకము అల్లాహ్ తఆలాపై యుండవలెనని వారు గుర్తుంచుకోవలెను. ఈ నిష్టాపరత మనందరిలో ఏర్పడుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్)

నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించెదను. అందులో ఒకరు గౌ॥ అల్ హాజ్ ఢాక్టర్ ఇద్రిస్ సెరోలెవ ఉప అధ్యక్షుల వారిది. వీరు 3 మే 2016 న కొద్ది పాటి అనారోగ్యమునకు గురి అయ్యి పరమపదించిరి. "ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్". వీరు బో అనే పట్టణపు స్కూలులో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న తరుణంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. 1966వ సంవత్సరములో కార్యవర్గ కమిటిలో సభ్యులుగా ఎన్నుకోబడిరి. మరణం వరకు వారు ఏదో ఒక జమాఅత్ పదవిని చేపట్టుతు వచ్చిరి. చాలా కాలం వరకు ఉప అధ్యక్షులుగా భాధ్యతలు నిర్వహించిరి. వీరు సఫలీకృత ముభల్లిఘ్‌లు. వీరి ద్వార అనేకులకు జమాఅత్ స్వీకరించే భాగ్యము లభించినది. వీరి గృహము మస్జిద్ నుండి దూరంగా యున్నను వీరు క్రమం తప్పకుండా ప్రతి రోజు ఫజర్, మఘ్‌రిబ్, ఇషా నమాజ్‌లను మస్జిద్‌లలో సల్పేవారు. సెలవు రోజున ఫజర్ నుండి అసర్ నమాజ్ వరకు మస్జిద్‌లోనే సమయంను గడిపేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము, నవాఫిల్‌లోనే అధిక సమయంను గడుపేవారు. జుమఆ నమాజ్ తదుపరి క్రమంగా ఎం.టి.ఏ ద్వారా వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను వినేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఏదో ఒక పుస్తకం ఎల్లప్పుడు వారి పఠణంలో ఉండేది. సహాయంను ఆశించిన ప్రతి ఒక్కరికి వారు సహాయంను అందించేవారు. వృత్తి పరంగా వీరు డాక్టర్ అయినను, ఒక రకంగా వారు జమాఅత్ కొరకు తమ జీవితంను అంకితం చేసిన వారి వలె మారిరి. అకీల్ అహ్మద్ బో ప్రాంతీయ మిష్నరి గారు ఇలా వ్రాసిరి, ఎవరైన ఆర్థిక సహాయం కొరకు మిష్నరి గారిని సంప్రదించినప్పుడు బడ్జెట్‌లో వారికి అనుగుణంగా ధనం లేనప్పుడు సహాయం కోరు వారిని మిష్నరి గారు డాక్టర్ గారి వద్దకు తీసుక వెళ్ళేవారు. కాని ఎనాడు కూడ వారిని సహాయం కోరు వారు సహాయం పొందకుండా వారి వద్ద నుండి వెనుదిరుగలేదు. క్రీ॥ శే॥ చాలా కరుణ హృదయం గలవారు. జీవిత సమర్పికులకు చాలా శ్రద్ధతో వైద్యం చేసేవారు. వారి వద్ద ఉన్న మందులను వారికి ఇచ్చి వారికొరకు దు:ఆ చేయమని కోరుకునేవారు. పేదవారికి ఉచితంగా వైద్యం చేసేవారు. పైగా వారి ప్రయాణపు ఖర్చులు కూడ వీరే భరించేవారు. అనేకులకు ఉచితంగా హర్నియ ఆపరేషన్ చేసేవారు. ఒకవేళ ఎవరైన అనారోగ్యమునకు గురి అయినచో వారిని వేరే వైద్యశాలలో చేర్పించి వారి ఫీజ్‌ను కూడా వీరే చెల్లించేవారు. వీరి వలన స్వచ్ఛమైన వ్యక్తిత్వం గల ఒక డాక్టర్ అల్ హాజ్ షేకూతామో గారు బైఅత్ చేసిరి. ఆ తరువాత తమ భూమి నుండి ఒక భాగమును జమాఅత్‌కు బహుకరించిరి. తదుపరి కాలంలో తమ తరువాత బైఅత్ చేసిన వ్యక్తి త్యాగాలలో ముందుండుటను చూసి డాక్టర్ బంగోరు గారు, పట్టణం మధ్యలో గల వారి భూమిని మస్జిద్ కొరకు జమాఅత్‌కు సమర్పించిరి. అంతేగాకుండా మస్జిద్ నిర్మాణం కొరకు 35 లక్షల లేవన్ (రూపాయలను) కూడ చెల్లించిరి. క్రీ॥శే॥ వారు అహ్మదియ్యత్ పట్ల చాలా అభిమానం గలవారు మరియు ఖలీఫాల కొరకు సదా దు:ఆలు చేయువారు. వీరు వసియ్యత్‌లో భాగస్వాములు, ఇతర చందాలలో కూడా శక్తి సామర్ధ్యములను మించి చెందాలు చెల్లించేవారు. వీరు సూదూర దేశాలలో నివసించే అహ్మదీయులు. అయిన కూడా వీరు విశ్వసించినచో తప్పక వీరు తమ సత్కార్యములలో అభివృద్ధి చెందుతు పోతుంటారు. అల్లాహ్ తాలా క్రీ॥ శే॥ వారికి ఉన్నత స్థాయిని కల్గించును గాకా! వీరి సంతానంలో కూడ అహ్మదియ్యత్‌ను స్థిరంగా నిలుపు గాకా! ఎల్లప్పుడు విధేయులై ఉండునట్లు చేయును గాకా! (ఆమీన్)

రెండవ జనాజ నమాజ్ గౌ॥ మన్సూర భేగం భర్త ఖాలిద్ సైఫుల్లా ఖాన్ ఆస్ట్రేలియా ఉప అధ్యక్షుల వారిది. వీరు జులై 21, 2016న ఆస్ట్రేలియాలో పరమపదించిరి. "ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్" వీరు నమాజ్‌లు సల్పేవారు, తహజ్జుద్ సల్పేవారు, అహ్మదియ్యత్‌ను గూర్చి పౌరుషం గల వారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. చాలా ఉత్తమురాలు. హాస్పెటల్స్‌లో కూడ నమాజ్ సల్పవలెననే ఆభిలాష వారికి ఉండేది. చివరి క్షణంలో వీరు నమాజ్‌ను మరిచిపోగా వారి భర్తతో నమాజ్ సమయంలో నాతో చదువించుమని కోరిరి. ఈ విధముగా వారు నమాజ్ సల్పేవారు. వీరు అస్ట్రేలియా, లిబియా, పాకిస్తాన్‌లోని తిర్‌బిలా మరియు లాహోర్‌కు చెందిన సివిల్ లైన్ వార్డుకు మహిళ అధ్యాక్షురాలిగా కూడ భాధ్యతలు చేపట్టిరి. ఒక బృంధమును సిద్దము చేసుకొని పని చేసేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల అత్యంత అభిమానం చూపేవారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పరాయణం చేసేవారు. క్రీ॥ శే॥ వారు వసియ్యత్ చేసిరి. చాలా శ్రద్దతో తమ చందాను చెల్లించేవారు. అస్థియొక్క చందా, నెలసరి చందాలు రెండు జులై వరకు చెల్లించినారు. వీరి కుటుంభములో వీరి భర్తతో పాటు, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు గలరు. వీరందరు ఏదో రకంగా జమాఅత్‌కు సేవ చేయుచున్నవారే. వీరి ఒక కుమారుడు ఉమర్ ఖాలిద్ గారు లండన్‌లోనే నివసించుచున్నారు. అంతేగాకా ఇక్కడి ఒక వీది అధ్యక్షుల వారు కూడ. వీరి మరోక కుమారుడు ఆస్ట్రేలియా జాతియా వఖ్ఫే జదీద్ కార్యదర్శుల వారు. అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థాయి కల్పించును గాకా! వీరి సంతానానికి కూడ వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాధించు గాకా! (ఆమీన్)


**ఇహపరలోకములో శుభములు పొందుటకు దుఆ**

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి)తో ఎవరో ఒకరు మా కొరకు దుఆ చేయగలరని అనిరి. హజ్రత్ అనస్ (రజి) ఈ దుఆ చదివిరి. ఇంకా దుఆ చేయగలరని అతడు కోరెను. నీ కొరకు ఇహ పరలోక శుభములను కోరినాను. నీవు ఇంకా ఏమి ఆశించుచున్నావు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్ భాగము 1 పుట 558) హజ్రత్ అనస్ (రజి) కథనము ప్రకారమే నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆను తరచుగా చదివేవారు. (బుఖారి కితాబుద్దావాత్ బాబ్ ఖౌలున్నబియ్యి సల్లం)

رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ

అనగా "ఓ మా పోషకుడా! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము పరలోకము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము. (అల్ బఖరహ్:202)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 25 Aug 2016 Issue No.25

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

(గత సంచిక తదుపరి భాగం)

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.ల) ఈ లక్ష్యము వైపు శ్రద్ధ చూపించుచు ఇలా తెలిపిరి. త్యాగాల పండుగ నుండి మనము మన సంతానమును త్యాగాల కొరకు సిద్ధము చేసుకోవలెననే గుణపాఠము నేర్చుకోవలెయును. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాంలు త్యాగము చేయుటకు సిద్ధపడిరి. అందుకే హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం కూడ బలి అగుటకు సంసిద్ధత తెలిపిరి. కాని అల్లాహ్ తాలా గొర్రెను బలి ఇవ్వమని అదేశించెను. గొర్రే మానవుని ప్రాణంతో సమానమైనది కాదు, మరియు వారి కుమారునికి ప్రత్యమ్నాయమైనది, విలువైనది కూడ కాదు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం దృష్టిలో గొర్రె ఒక సాధరణ జంతువు. ఎందుకనగా వారి వద్ద గొర్రెల ఒక పెద్ద మంద ఉన్నది. చాలా ధనికుడు కూడ. అతిథులు రాగానే వారి కొరకు ఒక గొర్రెను వండించేవారికి ఒక గొర్రే ఏమి విలువ చేయును. కావున మనము మన సంతానం కేవలం గొర్రెల నడవడికను నడవకూడదని దీని అర్థం. మనసులో గల గొర్రెలను బలి ఇవ్వవెను. కేవలం ప్రపంచమునకు అనుగుణంగా మాత్రమే మనము మన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పకూడదు. కేవలం వారికి తినిపించడం, త్రాగిపించడం మాత్రమే నేర్పకూడదు, కేవలం వారిని ఆరోగ్యవంతులుగానే తీర్చిదిద్దకండి. వారిలో మానవత్వంను కూడ నింపండి. వారి ఉనికి వరకే పరిమితమయ్యే విధంగా, వారిలో మానవత్వం లేని విధముగా, అల్లాహ్ తాలా మరియు అతని భక్తుల హక్కులను చెల్లించని వారలగునట్లు, తమ జీవన లక్ష్యమును మరిచిపోయే విధముగా వారిని అల్లారు ముద్దుగా పెంచకండి. మరల ఇలా తెల్పిరి: హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ను గొర్రను బలి ఇచ్చి మీ సంతానంలో గొర్రల నడవడికను, అంతమొందించినచో వారు అల్లాహ్ తాలా బహుమానాలను దక్కించుకొను వారగుదురు. ఎప్పుడివరకైతే దానిని మీరు అంతమొందించెదరో అప్పటి వరకు మీరు అతని బహుమానాలకు వారసులగుదురు. మరియు ప్రవక్తుత్వం మీలో కొనసాగును.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 2, పుట 114-115)

కావున కేవలం ప్రపంచ ప్రయోజనాలు పొందుట కొరకే మన సంతానమును శారీరక పరమైన ఆరోగ్యము వైపే శ్రద్ధ చూపించకుండ వారకి శిక్షణ, ధర్మమును ప్రపంచముపై ప్రాధాన్యాత నిచ్చు విధముగా అవగాహాన మరియు వారు సద్గుణములలో అభివృద్ధి చెందునట్లు ప్రత్యేకమైన శ్రద్ధ ను చూపవలెను. ఏకేశ్వరత్వంను స్థాపించుటలో అన్నిరకాల త్యాగాలను చేయుటకు వారు సిద్ధముగా ఉండునట్లు వారిలో ప్రేరణ కల్పించవలెను. వీటిపై తప్పక శ్రద్ధ చూపవలెను. మరియు ఇది మన బాధ్యత కూడ అనే విషయమును మనలోని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొనవలెయును. మనము ఈ విషయాలపై ఆచరించినప్పుడే మనకది సాధ్యమవుతుంది. ఎప్పుడైతే మనము దీనిని సాధించగలమో అప్పుడే హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిముస్సలాంల త్యాగాలను గుర్తుంచుకొని మనము పండుగలను జరుపుకున్నచో, ఖానా కాబా యొక్క నిర్మాణ లక్ష్యమును పూర్తి చేయు "**ఇతరుల**" సమజంలో మనము చేర్చబడుదుము. ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కూడ అల్లాహ్ తాలా ఇబ్రాహీం అనే నామముతో పిలువడం జరిగినది. మరియు వారి సమాజం వ్యాపించునని సువార్తను కూడ అందించినాడు. అతడు తెల్పుచున్నట్లు '**ఉరీహుక వలా ఉ జీహుకా వ ఉక్‌రిజు మిన్‌క ఖౌమన్**" అనగా నేను నీకు సౌఖ్యమును నొసంగెదను. నీ నామమును చేదరనివ్వను, నీ ద్వారా ఒక పెద్ద జాతిని సృష్టించెదను. వారు ( అ.సం) ఇలా తెల్పిరి: ఈ సువార్తతో నా మనసులో ఒక ఆనంధము కల్గినది. దీని అర్థం ఏమనగా ఏవిధముగానైతే నేను హజ్రత్ ఇబ్రాహీంనకు సమాజంను నొసంగితినో అదే విధముగా నీకు సమాజనంను నొసంగెదను. (తజ్‌కిరా పుట 530, ఎడిషన్ 4, ప్రచురణ రబ్వా)

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిముస్సలాంల వలె త్యాగాలు చేయువారిని, ఎల్లప్పుడు ఆ త్యాగాలను గుర్తుంచుకొను వారిని, మరియు ఏకేశ్వరత్వంను స్థాపించు వారిని, మరియు ఏకేశ్వరత్వంను వ్యాపింపజేయువారిని, అందుకొరకై అన్నిరకాల త్యాగాలను చేయువారిని, తమ మనస్సులో గొర్రె స్వభావంను రాకుండ జాగ్రత పడుచు అల్లాహ్ ఆదేశాలను ఆచరించువారిని అసంఖ్యాకంగా ప్రసాదించును. వారు కేవలం ప్రపంచసాధనకే ప్రాధాన్యత నివ్వకుండ, ప్రపంచ ఆశయమునే సాదించకుండ, ధర్మమునకు ప్రపంచముపై ప్రాదాన్యత నిచ్చెదరు. కావున ఈ లక్ష్యమును సాధించువారిలో లెక్కించబడుటకు మనలో ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా మనందరికి ఈ భాగ్యమును ప్రసాదించుగాకా!


ఇప్పుడు దు:ఆ చేయుదుము. ధర్మము కొరకు కష్టములను అనుభవించు వారందరి కొరకు దు: ఆ చేయవలెను. ధర్మమునకై ఖైదిలుగా మారిన వారి కొరకు త్వరగా వారు విడుదల కావలయునని దు:ఆ చేయవలెను. ప్రాణాలను త్యాగము చేయువారి కొరకు, అమరత్వం పొందిన వార కొరకు, వారి స్థానంలు ఉన్నతమవడం కొరకు, వారి సంతానం కూడ శాశ్వితంగా ధర్మముపై స్థిరంగా ఉండుటకు దు:ఆ చేయవలెయును. అల్లాహ్ తాలా అనుగ్రహము పొందుటకు దు:ఆ చేయవలెను. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మనతో సంతృప్తిగా ఉండును గాకా! మరియు అతను సంతృప్తి చెందు కర్మలను ఆచరించు భాగ్యమును మనకు నొసంగు గాకా! ఆర్థిక సహాయమును అందించు వారి కొరకు దు:ఆ చేయగలరు. ముసల్మాను సమాజం కొరకు దు:ఆ చేయగలరు. అదే విధముగా ముసల్మానులకు కూడ బుద్దిని ప్రసాదించమని, పరస్పరం తమ తమ హక్కులను చెల్లించువారు కావలెనని, దౌర్జన్యం, ఆక్రమనలనుండి దూరం ఉండునట్లు, ఈ కాలపు అవతారపురుషున్ని స్వీకరించడం కొరకై, మరియు శాంతి సామరస్యాలకు, ఏకేశ్వరత్వంనకు ప్రతీకైన ఖానా కాబా హక్కులను చెల్లించువారగుటకు, ముసల్మాను నాయకులు, ముసల్మాను ప్రజలు ఒకరు నొకరి హక్కులను చెల్లించు వారుకావలెనని దు:ఆ చేయగలరు. అదే విధముగా మనకు ఇస్లాం యొక్క అంధమైన చిత్రమును ప్రపంచమునకు చూపించు భాగ్యామును, మరియు ఇస్లాం యొక్క శ్రేష్టమైన సందేశమును ప్రపంచీకుల వరకు అందించే భాగ్యమును కూడ ప్రసాదించు గాకా! అదే విధముగా ప్రపంచములో నివసించుచున్న ప్రజలందరు ఏకేశ్వరున్నే ఆరాదించును గాకా! ( ఆమీన్)

హజ్ యాత్రలో జరిగిన పలు సంఘటనల వలన వందల సంఖ్యలో మరణాలు సంభవించినవి. ఎన్నో అమాయక ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వారందరి మన్ననల కొరకు వారిపై అల్లాహ్ అనుగ్రహం వర్షించుట కొరకు కూడ దు:ఆ చేయగలరు.

### ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్. జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజు బిక మిన్ షురూరిహిం"

❄❄❄




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz